ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 66 | శుక్రవారం 5 డిసెంబర్ 2025 | పేజీలు - 8 వెల - రూ.. 5


Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715



## ఆరు కంపెనీలకు ఎర్లీబర్డ్

# ప్రోత్సాహకాలు

- రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం..
- సిఐఐ సదస్సుకు ముందు తరవాత 50శాతం ప్రక్రియ మొదలు..
- చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం..

**అమరావతి, డిసెంబర్ 4 :**

ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మిడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర పక్రియ మొదలైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్నిశంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా

మిగతా.. 2లో



## చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో

# రైతన్నల అధోగతి

- నాణానికి రెండో వైపు చూడాలి...
- వ్యవసాయాన్ని దండగలా మార్చారు...
- మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి..
- మా హయాంలో రైతులకు ఉచిత బీమా అమలు..
- అగమ్య గోచరంగా కౌలు రైతుల పరిస్థితి..
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అప్పుడో మాట..ఇప్పుడో మాట..
- మాటలతో మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వం
- సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్..



**తాడేపల్లి, డిసెంబర్ 4 :**

నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడి యాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. (మిగతా 2లో)

## అన్నమయ్య జిల్లా కేంద్రం

# రాయచోటిగా గెజిట్

రాయచోటిలో భారీర్యాలీగా సంబరాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి, డిసెంబర్ 4 :**

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిని జిల్లా ప్రధాన కేంద్రంగా కొనసాగిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో రాయచోటిలో భారీ కృతజ్ఞతా ర్యాలీ మరియు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. టీడీపీ కార్యకర్తలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలతో కలిసి చెక్‌పోస్ట్ శివాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన కృతజ్ఞతాభినందన సభలో (మిగతా 2లో)

## అమరావతిలో రెండవ విడత

# ల్యాండ్ పూలింగ్

- 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు..
- యండ్రాయి గ్రామసభలో రైతులతో ముఖాముఖిలో నారాయణ..



**తాడేపల్లి, డిసెంబర్ 4 :**

అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ పక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యండ్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యండ్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ పక్రియను అధికారులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యండ్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమును ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు (మిగతా 2లో)

## ఏపిలో అధికారిక

# సెలవుల జాబితా

**అమరావతి, డిసెంబర్ 4 :**

ఏపీలో కొత్త ఏడాది 2026లో అధికారిక సెలవుల జాబితాను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం మొత్తం ఏడాదిలో 21 సెలవుల్ని ఖరారు చేసింది. కొత్త ఏడాదిలో జనవరి 15న మకర సంక్రాంతితో సెలవులు మొదలుకాబోతున్నాయి. జనవరి 26 ఎప్పటిలాగే రిపబ్లిక్ డే సెలవు ఉంటుంది. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి సెలవు, మార్చి 3న హెూలీ, మార్చి 19న ఉగాది, మార్చి 20న రంజాన్, మార్చి 27న శ్రీరామనవమి, ఏప్రిల్ 1న వార్షిక క్లోజింగ్ డే సెలవులు ఇచ్చారు. ఏప్రిల్ 3న గుడ్ ఫ్రైడే, 14న అంబేద్కర్ పుట్టినరోజు, మే1న మేడే, మే 27న బక్రీద్, జూన్ 25న మొహర్రం సెలవులు ఇచ్చారు.ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం, ఆగస్టు 25న మిలాద్ ఉన్ నబీ, సెప్టెంబర్ 4న కృష్ణాష్టమి, 14న వినాయక చవితి, అక్టోబర్ 2న గాంధీ జయంతి, అక్టోబర్ 20న విజయ దశమి (దసరా), నవంబర్ 8న దీపావళి, డిసెంబర్ 25న క్రిస్మస్ సెలవులు ఇచ్చారు. దీంతో సాధారణ సెలవులు ముగుస్తాయి. వీటిలో ఫిబ్రవరి 15న మహాశివరాత్రి, నవంబర్ 8న దీపావళి ఆదివారాలు రావడంతో ప్రత్యేక సెలవులేమీ ఉండవు. వీటితో పాటు ఆప్షనల్ హాలిడేస్ అదనంగా ఉంటాయి. వీటిని ప్రత్యేకంగా ఇవ్వలేదు.

## సత్యసాయి ప్రశాంతి నిలయంలో

# వందేభారత్ స్టాప్

- కలబురగి-బెంగళూరు-కలబురగి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పుట్టపర్తిలో స్టాప్..
- జనవరి రెండవతేదీ నుంచి స్టాప్ అమలు చేస్తూ రైల్వే శాఖ ప్రకటన..



**పుట్టపర్తి, డిసెంబర్ 4 :**

కలబురగి-బెంగళూరు-కలబురగి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌లోనూ నిలపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలును జనవరి 2వ తేదీ నుంచి ఎస్ఎస్‌పీఎన్ స్టేషన్‌లో రెండు నిమిషాలసేపు స్టాపింగ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ఈ రైలు వేళలను కూడా సవరించినట్లు తెలిపారు. కలబురగి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (నం. 22231) ఉదయం 5-15 గంటలకు కలబురగిలో బయలుదేరి, మధ్యాహ్నం 2 గంటలకు బెంగళూరుకు చేరేది. ఇకపై ఈ రైలు ఉదయం 6-10 గంటలకు బయలుదేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 22232) బెంగళూరులో 15 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరి, మునుపటి సమయంలోనే గమ్యస్థానానికి చేరుతుందన్నారు. ఇదేవిధంగా యశ్వంతపూర్-మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్ (నం. 17212) బెంగళూరులో జనవరి 1 నుంచి మధ్యాహ్నం 1-15 గంటలకు కాకుండా 12-45 గంటలకే బయలుదేరుతుందన్నారు. కానీ గమ్యస్థానానికి యథా ప్రకారంగానే చేరుతుందన్నారు. బెంగళూరు-భువనేశ్వర్ మధ్య (మిగతా 2లో)

## ఏపిలో

# జగన్ వున్నారా..!

## హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు



**విజయనగరం, డిసెంబర్ 4 :**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో (మిగతా 2లో)

# ప్రయాణ ఖర్చుల రగడ

- లోకేష్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు వైసీపీ టార్గెట్..
- జగన్ తన పదవీకాలంలో ఎంత ఖర్చు చేసారని టిడిపి రివర్స్ కౌంటర్..
- జగన్ , లోకేష్ ల మధ్య విమాన ప్రయాణాల రగడ..



**అమరావతి, డిసెంబర్ 4 :**

ఏపీ రాజకీయాలలో విమాన ప్రయాణాల ఖర్చు అంశం హాట్ టాపిక్ అయింది. ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పదవీకాలంలో విమాన ప్రయాణాల కోసం రాష్ట్ర ఖజానా నుండి ఏకంగా 222 కోట్లు ఖర్చు చేసినట్టు తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున టార్గెట్ చేస్తోంది. జగన్ వర్సెస్ లోకేష్ రగడతో ప్రజల సొమ్ముతో జల్సాలు చేసిందెవరు? అన్నది చర్చనీయాంశం అయ్యింది.వైసీపీకి టీడీపీ రివర్స్ కౌంటర్ మంత్రి నారా లోకేష్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని వైసిపి టార్గెట్ చేసిన క్రమంలో తెలుగుదేశం పార్టీ తాజాగా వైసీపీకి రివర్స్ కౌంటర్ ఇచ్చింది. ఇటీవల వైసిపి నారా లోకేష్ వీకెండ్స్ లో తరచుగా హైదరాబాద్ వెళుతున్నారని, దీనికోసం చార్టర్డ్ విమానాలను వాడుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వైసిపి నారా లోకేష్ లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు చేసింది.లోకేష్ పర్యటనలకు శాఖాపరమైన ఖర్చుపై క్లారిటీ అయితే ఈ ఆరోపణల నేపథ్యంలో కొడమల సురేష్ అనే వ్యక్తి ఆర్టిఐ ద్వారా లోకేష్ విమాన ప్రయాణ ఖర్చుల వివరాల సమాచారం కోసం ఆర్టిఐ కు దరఖాస్తు చేయగా, లోకేష్ పర్యటనలకు శాఖా పరంగా ఎటువంటి ఖర్చులు చెల్లించలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. లోకేష్ ఖర్చులు ఇందులో నుండే సమాచార సాంకేతికత, రియల్ టైం గవర్నెన్స్, ఉన్నత విద్య, నైపుణ్య అభివృద్ధి వంటి కీలకమైన శాఖలను (మిగతా 2లో)

# మనస్పర్థలు మామూలే

- 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంది ..
- దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం
- క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం
- పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశంలో పవన్‌కళ్యాణ్



**చిత్తూరు, డిసెంబర్ 4 :**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్ర అవృద్ధికి మూలమని చెప్పుకొచ్చారు. 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంద ని పేర్కొన్నారు. దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నామని.. క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుక గా మారుదామని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల మధ్య ?చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుందామని సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి పవన్ కీలక వ్యాఖ్యలు చేసారు. డిప్యూటీ సీఎం పవన్ చిత్తూరు లో కూటమి నేతలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు (మిగతా 2లో)

# రైతన్నల అధోగతి

(మొదటి పేజి (తరువాయి)

మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసిట్లు బిల్డప్ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌పుట్ సబ్సిడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎస్ఏఐఎల్‌కు సొంత గనులున్నాయి. ఆర్ఐఎన్ఎల్‌కు సొంత గనులు లేవు. ఎస్ఏఐఎల్, ఆర్ఐఎన్ఎల్‌కు తేడా ఇదే. విశాఖ స్టీల్‌కు సొంత గనులు లేకే నష్టాలు. మిట్టల్‌కు సొంత గనులు ఇవ్వాలని బాబు అంటాడు. కానీ విశాఖ స్టీల్‌కు మాత్రం సొంత గనులు అడగరు. ప్రైవేట్‌కు గనులు అడుగుతారు కానీ.. ప్రభుత్వ ప్లాంట్‌ను పట్టించుకోరని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ఇచ్చేశామంటూ నిసిగ్గుగా చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. సూపర్–6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది గాడిదలను కాయడానికా? అంటూ మండిపడ్డారు. రైతులకు కూటమి ఇచ్చిన ప్రతిమాట అబద్ధమన్న వైఎస్ జగన్.. ఉచిత బస్సు ప్రయాణం కొంతమందికే, కొన్ని బస్సులు పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్–6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబు నుంచి గోబెల్స్ పాఠాలు నేర్చుకోవాలి. గోబెల్స్‌కు చంద్రబాబే టీచర్' అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏమైంది?. రెండేళ్లలో ఒక్కొక్కరికి రూ. 72 వేలు ఇవ్వాలి ఏమైంది?. ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ. 1500 ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.18 వేలు ఇవ్వాలి.. ఇచ్చారా?. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అన్నారు.. ఇచ్చారా?. చంద్రబాబు ఈ–క్రాప్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీసీఎస్‌వోతో మేం ఒకటినే జీతాలు ఇచ్చేలా చేశామని.. చంద్రబాబు హయాంలో ఏపీసీవోఎస్‌ను నీరుగార్చారంటూ దుయ్యబట్టారు. ఏపీసీవోఎస్‌లో రెండు, మూడు నెలలకు కూడా జీతాలు లేవు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కేవలం ఒక డీఏ మాత్రమే ఇచ్చారు. ఒక డీఏ కూడా వాయిదాల్లో ఇస్తారంట. రిటైర్డ్ అయ్యాక ఎరియర్స్ ఇస్తామన్నది బాబు ప్రభుత్వమే. ఎన్నికల్లో ఇచ్చిన పీఆర్సీ హామీ ఇప్పటికీ లేదని అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు. పీఆర్సీ ఛైర్మన్ కూడా లేడు. జీతాలు పెరగొద్దని పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించలేదు. పీఆర్సీ లేదు.. ఐఆర్ లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.31 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

# మనస్పర్థలు మామూలే



(మొదటి పేజి (తరువాయి)

పదోన్నతులు కల్పించగలిగామని అన్నారు.ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే... ఎటువంటి పైరవీలకు తావు లేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతలు కల్పించామన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనపై ఇంత బలంగా ముందుకు వెళ్తుందంటే మీ అందరూ ప్రభుత్వానికి అండగా నిలబడడంతోనే ఇదంతా సాధ్యమైందని చెప్పారు.కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులకు విభిన్న భావజాలాలు ఉన్నా... మనందరం రాష్ట్రం బాగుండాలి– అరాచకాలు ఉండకూడదనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డామని చెప్పారు. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్థలు ఉండ టం సహజమని పేర్కొన్నారు. ఒక చోట కూర్చొని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయని చెప్పుకొచ్చారు. ఆ రోజు చిన్నగా మొదలుపెట్టిన కూటమి ఈ రోజు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతో బలమైన శక్తిగా మారిందన్నారు.ఈ రోజు ఇంత మందికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వగలిగామంటే కారణం మనందరి ఐక్యతే. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు కష్టపడితే రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు. తాను 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నానని...ఏనాడు కూడా గుర్తింపు కోరుకోలేదన్నారు. ఏ వ్యక్తికి అయినా పదవి అనేది బాధ్యత తప్ప అలంకారంగా మారకూడదని పవన్ సూచించారు. స్వచ్ఛరథాలు పరిశీలన.....

స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛరథాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తీసుకొచ్చిన స్వచ్ఛ రథాల దగ్గరకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలను పరిశీలించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను అభినందించారు.

# రైతుల్ని చూసి కారుదిగిన పవన్

## ఇనాం ఎస్టేట్ గ్రామ సమస్యలపై వినతి
## కలెక్టర్‌తో చర్చించి పరిష్కరిస్తానని హామీ



**చిత్తూరు, డిసెంబర్ 4 :**

చిత్తూరు జిల్లా పర్యటనకు వెళ్లిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తిరుగు ప్రయాణంలో రైతులను చూసి కాన్వాయ్ దిగి వచ్చారు.. తిరుపతిలో దామినేడు నేషనల్ హైవేపై ప్రయాణిస్తున్న సమయంలో వర్షంలో ప్ల కార్డులతో ఎదురుచూస్తున్న రైతులను గమనించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి వారితో మాట్లాడారు.. రైతుల సమస్యలను శ్రద్ధగా విన్నారు..డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు రైతులు.. 1961లో ప్రభుత్వం ఎస్టేట్ అబోలిషన్ యాక్ట్ కింద తమ గ్రామాన్ని స్వాధీనం చేసుకుందని.. 1962 సర్వేలో పొరబాటుగా 175 ఎకరాలు అనాధీన భూములుగా నమోదు అయ్యాయని తెలిపారు.. గ్రామం ఇనాం ఎస్టేట్‌గా ఉన్న సమయంలో 26 కుటుంబాలు శిస్తులు చెల్లిస్తూ భూములను సాగుచేసుకుంటూ వచ్చామని.. రైతుల మధ్య ఎలాంటి వివాదాలు లేవని, తమ అనుభవంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు.. ఇక, తమ సమస్యలపై పవన్ కల్యాణ్‌కు అర్జీలు అందజేశారు రైతులు.. మరోవైపు, రైతుల విన్నపాలను ఆలకించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కలెక్టర్‌తో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఆరు కంపెనీలకు ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాలు




(మొదటి పేజి (తరువాయి)

పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యా నించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లిబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

# భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు

## ఘన స్వాగతం పలికిన ప్రధాని మోదీ
## ఇరువురు నేతలు ప్రధాని నివాసానికి చేరిక..
## నేడు కీలక ఒప్పందాలపై సంతకాలు..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 4 :**

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి ఢిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా–రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# రెండవ విడత ల్యాండ్ పూలింగ్

(మొదటి పేజి (తరువాయి)

నిర్ణయించారని అన్నారు. రెండో విడతలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లో 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. గతంలో భూ సమీకరణ సమయంలో రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని.. ఇక్కడ కూడా ఏడాది కాలంలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భూ సమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

# వందేభారత్ పుట్టపర్తిలో స్టాప్

(మొదటి పేజి (తరువాయి)

నడిచే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (నం. 18464)ను గిద్దలూరు స్టేషన్ నుంచి డోన్ స్టేషన్ వరకూ సమయాలను మార్పుచేసినట్లు తెలియజేశారు. ముంబై–కోయంబత్తూరు కుర్లా ఎక్స్‌ప్రెస్ (నం. 11013) జనవరి 1 నుంచి ధర్మవరం నుంచి ధర్మపురం స్టేషన్ వరకూ వేళలను స్వల్పంగా మార్పుచేసినట్లు వివరించారు.

# ప్రయాణ ఖర్చుల రగడ

(మొదటి పేజి (తరువాయి)

నిర్వహిస్తున్న మంత్రి లోకేష్ తన 77 హైదరాబాద్ ట్రిప్పులకు అయ్యే ఖర్చులను తన సొంత జేబు నుండి ఖర్చు చేసుకున్నట్టు దానికోసం ప్రభుత్వ నిధులను ఇవ్వలేదని పేర్కొంది. ఈ విషయమై వైసీపీ చేసిన ఆరోపణలను ఆర్టిఐ ఇచ్చిన సమాచారంతో టార్గెట్ చేస్తున్న టిడిపి, వైసిపి వాదన అవాస్తవమని కొట్టిపారేసింది. జగన్ జల్సాల ఖర్చులు రూ.222.85 కోట్లు: టీడీపీ టార్గెట్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రయాణ ఖర్చుల కోసం ఎంత ఖర్చు చేశారో తాజాగా కొత్త గణాంకాలు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ పత్రాల ప్రకారం వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హెలికాప్టర్, విమాన ప్రయాణాల కోసం రూ.222.85 కోట్లను ప్రజా నిధుల నుండి ఖర్చు చేసినట్టు పేర్కొంది.టిడిపి, వైసిపిల మధ్య రాజకీయ రగడ ఈ వ్యాఖ్యల పైన స్పందించిన వైసిపి తండ్రి చంద్రబాబు లేకపోతే లోకేష్ మంత్రి అయ్యేవాడు కాదని విమర్శలు గుప్పించింది. అబద్దాలను ప్రచారం చేయడం వల్ల లోకేష్ ప్రావీణ్యం సంపాదించారని టార్గెట్ చేసింది. తండ్రి చంద్రబాబు భారత రాజకీయాల్లో అబద్దాలకు ఛాంపియన్ అంటూ పేర్కొంది. ప్రతిరోజు కనీసం ఒక్క అబద్ధాన్ని పోస్ట్ చేయకుండా చంద్రబాబు లోకేష్ నిద్రపోలేరు అనేది నిజమేనా? అంటూ చంద్రబాబును, లోకేష్ ను టార్గెట్ చేస్తుంది. ప్రస్తుతం ఈ వివాదం టిడిపి, వైసిపి ల మధ్య రాజకీయ రగడకు కారణమైంది.

# రాయచోటిగా గెజిట్

(మొదటి పేజి (తరువాయి)

పాల్గొన్నారు. సభలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి గజమాలలు పెట్టి ఘనంగా సన్మానించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అన్నమయ్య జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాయచోటి జిల్లా కేంద్రానికి అత్యంత అనువైన ప్రదేశం అని, నీటి సౌకర్యం మరియు మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయని, జిల్లా ఏర్పాటు కోసం సహకరించిన మంత్రివర్గ ఉపసమితికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఏ రాజకీయ పార్టీ చేయలేని విధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతాభినందన సభ నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా హాజరవడం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందని తెలిపారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఏపిలో జగన్ వున్నారా..!

(మొదటి పేజి (తరువాయి)

హోంమంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

## హిడ్మాతోపాటు శంకర్‌ను చిత్రహింసలు
## చికిత్సకోసం విజయవాడకు వెళితే
## పట్టుకుని కాల్చి చంపారు..
## దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ
## ప్రతినిధి వికల్ప్ ప్రకటన

**విశాఖపట్నం, డిసెంబర్ 4 :**

మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్వో మాలోల

## అలరించిన ఘంటసాల సంగీత విభావరి

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 4:**
సంగీత సామ్రాజ్యానికి మకుటం లెజెండరీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి పురస్కరించుకొని లలిత కళాపరిషత్‌లో నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులకు శ్రవణానందాన్ని కలిగించారు. నగరంలోని లలిత కళాపరిషత్తులో ఘంటసాల సంగీత విభావరి, లలిత కళాపరిషత్ సంయుక్తంగా వెంకటేశ్వర్లు 103 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిఆర్ఓ మాలోల, రవికాంత్, రమణ, పరిషత్ కార్యదర్శి పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఘంటసాల పాడిన పాటల యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం కళాకారులు ఘంటసాల పాడిన భక్తి గీతాలు, ప్రణయ గీతాలు విరహ గీతాలు పాలు ఆహుతులను ఆనంద పరవశంలో ముంచేత్తారు. కార్యక్రమంలో రామ్ గోవింద్ సాగర్, వెంకటేష్ సుబ్బయ్య,అస్లాం భాష లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత

**గుత్తి, డిసెంబర్ 4:**
గుత్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు తమ సెల్ ఫోన్‌లను పోగొట్టుకోగా బుధవారం జిల్లా ఎస్పీ, సిఐ రామారావు ఆదేశాల మేరకు గుత్తి పోలీస్ కానిస్టేబుళ్లు ప్రజలకు అప్పగించారు. గుత్తి మండల పరిధిలోని 26 గ్రామాలకు చెందిన వారు సెల్ ఫోన్లను పోగొట్టుకున్నట్లు జిల్లా ఎస్పీకి ఇటీవల ఫిర్యాదులు అందాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జిల్లా ఎస్పీ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు రికవరీ చేసి లబ్ధిదారులకు అందించాలని గుత్తి సిఐకి ఎస్పి సూచించారు. దీంతో సిఐ రామారావు పోలీస్ కానిస్టేబుళ్ల ద్వారా లబ్ధిదారులకు ఫోన్లను పంపిణీ చేశారు. తాము ఎప్పుడో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు తిరిగి అప్పగించడంపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




బాచుపల్లికి చెందిన సుంకప్ప, ఉమాకు సెల్‌ఫోన్లు అప్పగిస్తున్న కానిస్టేబుళ్లు

## అమ్మవారిశాలలో రామ సత్యనారాయణ స్వామి వ్రతం

**యాడికి, డిసెంబర్ 4 :**
యాడికి మండల కేంద్రంలోని వైశ్యవీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిశాలలో గురువారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 11 దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశానేజ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

## పెద్దమ్మతల్లికి పౌర్ణమి పూజలు

**యాడికి, డిసెంబర్ 4 :**
యాడిక మెయిన్ బజార్‌లో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి కి గురువారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకే ఆలయ ప్రాంతాన్ని అంతా మామిడి తోరణాలతో అరటిపట్టలతో అందంగా అలంకరించి సుప్రభాత సేవ గంగా పూజ పంచామృతాభిషేకము నూతన పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించి భక్తి పాటలతో భజన కార్యక్రమము లలితా సహస్రనామావళి కుంకుమార్చన మొదలైన పూజా కార్యక్రమాలన్నీ ఘనంగా నిర్వహించి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



పెద్దమ్మతల్లికి ప్రత్యేక అలంకరణ



పెద్దమ్మతల్లికి పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## లక్ష్య సాధనకు విద్యార్థులు నిరంతరం కష్టపడాలి

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ..

**కనేకల్, డిసెంబర్ 4 :**
విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో కష్టపడాల్సి ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. కనేకల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలన్న ఉన్నత లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు తన కుమారుడు నారా లోకేష్ బాబుకు విద్యాశాఖ మంత్రి పదవినీ అప్పగించానన్నారు. విద్యాశాఖలో నారా లోకేష్ బాబు అనేక సంస్కరణలు తీసుకొసున్నారన్నారు. వాటి ఫలితంగా సామాన్య కుటుంబాల పిల్లలు మంచి విద్య అభ్యసించా గల గుతున్నారన్నారు. పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన డ్రస్సులు, స్కూల్ బ్యాగులుతో పాటు పాఠశాలల్లో చదువుకునేందుకు చక్కటి వాతావరణం, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం,పౌష్టిక ఆహారం ఏం చేస్తున్నారు. నాణ్యమైన విద్యను అందరికీ అందిస్తే మంచి పౌరులుగా తయారవుతారు అనే ఉద్దేశం. అందుకే లోకేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. విద్యలో నైపుణ్యత సాధించి డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్వేర్స్ ప్రొఫెసర్స్ సైంటిస్ట్ లాంటి పోస్టులతో జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటారన్నది ఆయన ఉద్దేశమన్నారు. తద్వారా అందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు కల్పించాలని ఆయన సంకల్పించారు. జీవితంలో మీరు ఏమి కావాలనుకుంటున్నారో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. దాన్ని సాధించడానికి నిరంతరం కష్టపడాలని గుర్తుచేశారు. చదువుకొనే పిల్లలు ముఖ్యంగా సెల్ఫోన్, టీవీ, ఇంటర్నెట్ లాంటి మాధ్యమాల జోలికి వెళ్లకూడదన్నారు. మీ లక్ష్య సాధనకు అవి ప్రతిబంధకాలుగా ఏర్పడతాయనీ ఎమ్మెల్యే ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, ఉప్పర సంఘం చైర్మన్ ఆనంద్ రాజ్ మాజీ కన్వీనర్ లాలెప్ప, సహకార బ్యాంకు అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, వర్క్ కమిటీ చైర్మన్ చాంద్ బాషా, నీటి సంఘం అధ్యక్షుడు బీటీ రమేష్, బసవరాజు, ఆది, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




ఎమ్మెల్యేను సత్కరించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు. పాఠశాల అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి..

**తాడిపత్రి, డిసెంబర్ 4:**
తాడిపత్రి పట్టణాభివృద్ధిలో భాగంగా గాంధీ కట్ట వద్ద నుంచి నంద్యాల రోడ్డు వరకు ఉన్న ఓపెన్ పెద్ద కాలువను మూసివేసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి దానిపై రోడ్డును వేసే పనులకు గురువారం శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పట్టణంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. తాడిపత్రి పట్టణం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గాంధీకట్ట వద్దనున్న పెద్ద కాలువపై మూతసేసి దాని స్థానంలో 4 కోట్ల రూపాయలతో రోడ్డును నిర్మిస్తామని, ఇక్కడ్నుంచి నంద్యాల రోడ్ లోకి కలుపుతామన్నారు. మున్సిపాలిటీలో నిధులు లేకపోయినప్పటికీ, కొంతమంది దాతల సహాయంతోను, తమ స్వంత నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పెద్ద కాలువపై రోడ్డు నిర్మించడంతో డ్రైనేజ్ లోని మురుగు వ్యర్థాలు, దుర్వాసన లేకుండా శుభ్రంగా ఉంటుందన్నారు. ప్రజలకు దాదాపు మూడు కిలోమీటర్లు మొత్తం చుట్టూతిరగకుండా దూరం తగ్గుతుందన్నారు. పెద్ద కాలువపై రోడ్డు కేవలం ప్రయాణం కోసమే కాకుండా, డ్రైనేజ్ కూడా శుభ్రంగా ఉంచాలనేదే తమ ఉద్దేశ్యమన్నారు. ఖచ్చితంగా 12 నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



పెద్ద కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## పార్టీ గెలుపు కోసం సమన్వయంతో ముందుకెళ్లండి

### వైసీపీ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి .. తాడేపల్లిలో సజ్జలను కలిసిన పెమ్మక చెన్నకేశవరెడ్డి ..

**పామిడి, డిసెంబర్ 4:**
రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే అని మీరంతా భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరించి పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని వైసీపీ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, మంగళగిరి ఇంచార్జి మంతిరెడ్డి వేమారెడ్డిని కలిశారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా ప్రత్యేకించి గుంతకల్లు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై పెమ్మక చెన్నకేశవరెడ్డి వివరించారు. మీరంతా కార్యకర్తలకు అండగా ఉంటూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలన్నారు. మన వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు సాదించిన ప్రగతిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివిరిస్తూ భవిష్యత్తులో పార్టీ గెలుపుకు కృషి చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. పామిడి పట్టణ ఉపాధ్యక్షులు తుల్లాబాయ్, కిశోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైకాపా కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి



వైసీపీ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మెన్ ~పెమ్మక చెన్నకేశవరెడ్డి



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి ..

**తాడిపత్రి, డిసెంబర్ 4:**
పట్టణంలోని తమ స్వగృహంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను శాసనసభ్యులు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి పంపిణీ చేశారు. దాదాపు 46 లక్షల రూపాయల విలువగల చెక్కులను శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. గన్నేవారిపల్లి కాలనీకి చెందిన చిన్న గోవర్ధన్ ఇటీవల యాక్సిడెంట్ లో ఒక కాలు తొలగించి చేసిన ఆపరేషన్ కి సంబందించి 9 లక్షల రూపాయల చెక్కు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింబిలి ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

### *రూ.10,250 నగదు స్వాధీనం..*

**బెళుగుప్ప, డిసెంబర్ 4:**
బెళుగుప్ప మంగోటి చెరువు వద్ద గురువారం పేకాట ఆడుతున్న ఎనిమది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు యస్ఐ శివ తెలిపారు.రాబడిన సమాచారం మేరకు స్థానిక మంగోటి చెరువు వద్ద పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ శివ తన సిబ్బందితో దాడి చేసి 8 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 10250రూపాయల నగదు తో పాటు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**బెళుగుప్ప, డిసెంబర్ 4:**
మండల పరిధిలోని ఆవులెన్న గ్రామానికి చెందిన హరిజన వన్నూరుస్వామి (44) కడుపు నొప్పి భరించలేక ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. మృతుని భార్య రామాంజనమ్మ ఫిర్యాదు మేరకు వివరాలు, మృతుడు వన్నూరుస్వామి అతిగా మద్యం తాగుతూ అనారోగ్యానికి గురై కడుపునొప్పితో బాధపడుతుండేవాడని, వైద్య చికిత్సలు చేయించిన మద్యం సేవించడం మానుకోలేదని, నొప్పి ఎక్కువగా ఉండడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొన్నాడని, గురువారం ఉదయం తలుపులు తెరవకపోవడంతో ఇంటిపక్కల వారు కిటికీలో చూడగా ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఉండడంతో బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతునికి కూతురు పూజిత ఉన్నారు, హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...



ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న హరిజన వన్నూరుస్వామి

## అరటి రైతు నాగలింగంది ప్రభుత్వ హత్యే

### వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 4 :**
పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం ఆత్మహత్య బాధాకరమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక నాగలింగం గురువారం తన స్వగ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.

## వైభవంగా చింతల రాయుని ఆకాశ దీపోత్సవం



50 అడుగుల ఏకశిల రాతి స్తంభంపై ఆకాశదీపం వెలిగిస్తున్న దృశ్యం

**తాడిపత్రి, డిసెంబర్ 4:**
స్థానిక చారిత్రాత్మక దేవాలయం శ్రీ చింతల వెంకటరమణస్వామి దేవస్థానంలో అత్యంత భక్తిశ్రద్ధల నడుమ గురువారం రాత్రి వైభవంగా ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. ఆకాశ దీపోత్సవానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ అయ్యంగార్ తలపై దీపాన్ని ఉంచుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దాదాపు 50 అడుగుల ఎత్తుగల రాతి ఏకశిల స్తంభానికి, కర్రలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెటుకలపైకి ఎక్కి ఆకాశ దీపోత్సవాన్ని ఆవిష్కరించారు. శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయ ప్రాంగణం గోవింద గోవిందా అంటూ భక్తుల నామస్మరణతో మారుమోగింది.



తలపై ఆకాశదీపం పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యం



మెగా పిటిఎం ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిసిడిఓ అనిత

## తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఏర్పాట్లు పరిశీలన

**జిసిడిఓ అనిత ..**

**రోళ్ల, డిసెంబర్ 4 :**
మండలం లోని అవినకుంట గ్రామంలో నెలకొల్పిన కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలను సమగ్ర శిక్ష "జిసిడిఒ" అనిత గురువారం సందర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నిర్వహించే మెగా పేరెంట్స్ డే -3.0 ఏర్పాట్లను ఆమె పరిశీలించి సలహాలు, సూచనలు అందించారు. పదవ తరగతి విద్యార్టినీలు 100 రోజుల ప్రణాళిక పాటించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, మున్వర్ జాన్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



రేషన్ షాప్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ షేక్షావలి

## రేషన్ షాప్ తనిఖీ

**తహసీల్దార్ షేక్షావలి..**

**రోళ్ల, డిసెంబర్ 4 :**
రోళ్ల -1 రేషన్ షాప్‌ను తహసీల్దార్ షేక్షావలి గురువార తనిఖీ చేశారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరకులను సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్ నాగరాజు కు సూచించారు. ఈకార్యక్రమంలో సి ఎస్ డీటీ భాగ్యలక్ష్మి,వీ ఆర్ ఓ లక్ష్మినరసింహ తదితరులు ఉన్నారు.

## నేడు తనకల్లుకు ఎమ్మెల్యే కందికుంట రాక

**కన్వీనర్ తొట్లిరెడ్డి శేఖర్ రెడ్డి..**



**తనకల్లు, డిసెంబర్ 4:**
కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం ఉదయం 9.00గంటలకు సి. జి. ప్రాజెక్ట్ గురుకుల పాఠశాలలో జరిగే మెగా టీచర్స్ -పేరెంట్స్ సమావేశానికి హారవుతున్నట్లు తెదేపా కన్వీనర్ తొట్లీ రెడ్డిషేకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇంఛాదర్జీలు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## విద్యా వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**ఎంఈఓ కృష్ణమూర్తి రాజు..**



**అగళి, డిసెంబర్ 4:**
ఐదు నెలల కాల పరిమితితో 2025 -2026 సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన నేడు సాయంత్రం ఐదు గంటల లోపు విద్యా వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని ఎంఈఓ కృష్ణమూర్తి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఇరిగేపల్లిలో హిందీ పండిట్,పి బ్యాడిగెరలో హిందీ పండిట్, ఇనగలూరులో ఎస్ఏబిఎస్, (బ్యాచిలర్ సైన్స్)ఈ మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో (స్కూల్ అసిస్టెంట్)పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటికోసం నేడు సాయంత్రం లోపు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో అర్హత గల సర్టిఫికెట్లు బయోడేటా తో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హత కలిగి ఎంపికైన వారికి నెలకు రూ, 12,500 వేతనం ఉంటుందన్నారు.అర్హత ఉండి ఆసక్తిగల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కృష్ణమూర్తి రాజు కోరారు

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అగళి,డిసెంబర్ 4 :**
అగళి ఇందిరమ్మ కాలనీలో వెల్డింగ్ పనిచేస్తున్న మహాలింగ (32) గురువారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మహాలింగ వెల్డింగ్ పని చేస్తూ జీవనం సాగించేవాడని ఇంటి ఖర్చులకు డబ్బులు సరిగా ఇవ్వకపోవడంతోను సమయానికి ఇంటికి రాకపోవడంతో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఉండేవి. భార్య శోభ ఎంత చెప్పినా వినే వాడు కాదని దీంతో శోభ బ్యాంకు ఎగ్జామ్ కు కోచింగ్ తీసుకోవడానికి నంద్యాల కు వెళ్ళింది, తన కూతురు 3 సంవత్సరాలు ఆడ పాప ను తన అమ్మ దగ్గర పుట్టినింట్లో వదిలి బ్యాంక్ కోచింగ్ కు వెళ్ళింది.ఈ విషయంలో ఒంటరి తనానికి ఫీల్ అయ్యి బాడుగకు ఉన్న ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు.తమ్ముడు శివ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ శ్రీరాములు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన మహాలింగ

# దత్తాత్రేయ ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు

## కన్నుల పండువగా దత్త జయంతి వేడుకలు..

**అగళి, డిసెంబర్ 4:**
మండల పరిధిలోని ఎంఎం పాళ్యం గ్రామంలో వెలసిన శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఆలయంలో గురువారం దత్త జయంతి గురు పౌర్ణమి ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. దేవాలయ సమితి అధ్యక్షులు వి బాలాజీ ఆధ్వర్యంలో దత్త జయంతి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా చూడముచ్చటగా నిలిచాయి. దేవాలయం ప్రాంగణం అంతా కళకళలాడింది.దత్త జయంతిని పురస్కరించుకొని అర్చకులు నాగరాజారావు, చంద్రమౌళి ఉదయం నుంచే భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. మంత్రోచ్చరణలతో ఆలయంలో ఉదయం నుండి వివిధ అభిషేకాలు వస్త్రాభరణం పూలమాల అలంకరణలు అర్చనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి ఉమేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి సేవలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భక్తులు వచ్చి తమ భక్తిని వ్యక్తపరిచారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ నిర్వాహకుల కుటుంబీకులు





స్వామివారికి మంగళహారతిస్తున్న అర్చకులు చంద్రమౌళి ప్రత్యేక అలంకరణలో దత్తాత్రేయ స్వామి

ప్రత్యేక పూలతో దత్తాత్రేయ స్వామిని చూడ ముచ్చటగా అలంకరించడం విశేషం ఉదయం నుండి రోజంతా నిర్వహించిన పూజల్లో పూలతో ప్రత్యేకంగా రూపొందించిన దత్తాత్రేయ స్వామి మూలవిరాట్ అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. శాంతిని ప్రసాదించేలా కార్యక్రమం సాగింది.ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, అలాగే ఆలయ ప్రాంగణం దేవతా వృక్షాలతో అద్భుతంగా ఉన్నాయని ఒక్కొక్క చెట్టు కు ప్రదక్షణలు చేస్తూ భక్తులు దత్తాత్రేయ స్వామి మహిమను స్మరించుకున్నారు.

ఆర్యవైశ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.స్వామి వారికి శోభాయమానంగా పుష్పాలంకారాలు చేసి, భజనలు,కీర్తనలు పాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అదేవిధంగా భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దేవాలయ వాతావరణం అంతటా భక్తి శ్రద్ధలతో నిండిపోయింది.ఈ దత్త జయంతి ప్రత్యేకపూజలు భక్తులను ఆధ్యాత్మికంగా అలరిస్తూ,సంప్రదాయ రీతిలో వైభవంగా పూర్తయ్యాయి. పాల్గొన్న భక్తులకు అర్చకులు మహా మంగళహారతి పంచామృత ప్రసాదం వితరణ చేశారు.దేవాలయ నిర్మాణ కర్త దివంగత సత్యనారాయణ శెట్టి కుమారులు దేవాలయ కార్యనిర్వాహకులు ఎం ఎస్ ప్రకాష్,ఎం ఎస్ రాధాకృష్ణ,ఎం వి బాలాజీ,ఎం వి నవీన్,ఎం ఆర్ వరుణ్,ఎంవి అశ్వత్,ఈ ఎన్ రమేష్ గుప్త,భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## కన్వీనర్ అశోకవర్ధన్ రెడ్డికి అందజేత.. కదిరి రూరల్ పరిశీలకులు శ్రీనివాస్ నాయుడు..

**తనకల్లు, డిసెంబర్ 4:**
తనకల్లు మండల పరిధిలోని చెక్కవారి పల్లి పంచాయతీ కొక్కంటి గ్రామం నుంచి వైఎస్ఆర్సీపీ కదిరి రూరల్ పరిశీలకులు శ్రీనివాసులు నాయుడు



సంతకాలు అందజేస్తున్న నాయకులు



సంతకాలు అందజేస్తున్న నాయకులు

కోటి సంతకాల సేకరణ పాత్రలతో పాటు గ్రామస్థాయి కమిటీ సభ్యులు నియామక పత్రాలు తనకల్లు మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి కి అందచేశారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల సీనియర్ నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి , ఎగువతొట్లి పల్లి గ్రామం నుండి నవీన్ కుమార్ కోటి సంతకాల పత్రాలు ఆయన కు అందచేశారు.





శ్రీ దత్తాత్రేయ ఆశ్రమంలో భజన చేస్తున్న అయ్యప్ప భక్తులు. దత్తాత్రేయునికి హెూమం, పూజలు చేస్తున్న పీఠాధిపతులు

# ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి

## అయ్యప్ప భక్తుల భజన.. ఆర్యవైశ్య సంఘం భక్తి గేయాలు. ..

**అమరాపురం, డిసెంబర్ 4:**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ దత్తాత్రేయ ఆశ్రమంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామికి బ్రాహ్మ ముహూర్తంలో తెల్లవారుజామున రుద్రాభిషేకం, శ్రీ గాయత్రీ దేవికి కుంకుమార్చన, శ్రీ అభయాంజనేయ స్వామికి రుద్రాభిషేకం, లలితా సహస్ర పారాయణం, గురు చరిత్ర పారాయణం, శ్రీ దత్తాత్రేయ స్వామికి హెూమం, వివిధ రకాల పూజలు పుష్ప అలంకరణ, శ్రీ అయ్యప్ప స్వామి భక్తులచే భజన కార్యక్రమం, అమరాపురం శ్రీ ఆర్యవైశ్య సంఘం మహిళలు దత్తాత్రేయ స్వామికి భక్తి గేయాలు, స్వామివారి ఆశీర్వాదం, మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి అందజేశారు.



భక్తుల నడుమ పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర స్వామి



పూజలు నిర్వహిస్తున్న ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి

సాయంత్రం కార్తీక దీపోత్సవం కార్యక్రమం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి నడుమ. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.





పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం మహిళలు. శ్రీ సిద్దేశ్వర స్వామి ఆశీర్వాదం పొందిన అమరాపురం ఆర్యవైశ్య మహిళలు



అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

## బాల్య వివాహాలపై అవగాహన

**అగళి, డిసెంబర్ 4:**
మండల పరిధిలోని ఇనగలూరు క్లస్టర్‌కు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు వంద రోజులు పాటు బాలిక సంరక్షణ కౌమార బాలికల సాధికారత సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసి డిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం బాలికల ఉజ్వల భవిష్యత్తుకు బాట వేస్తూ వారికి ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యకర్తల మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల జరిగే సమస్యలను వివరించారు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల నటరాజు,మండల బీసీ సెల్ అధ్యక్షుడు నందకుమార్,నాయకులు కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం

## పల్స్ పోలియో విజయవంతం చేయండి

**పుట్టపర్తి, డిసెంబర్ 4:**
ఈనెల 21వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఫై రోజా వైద్య ఆరోగ్య సిబ్బందికి పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా మొదటి రోజే వంద శాతం లక్ష్యాలను సాధించే విధంగా రూపకల్పన చేసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు ఐదు సంవత్సరాల లోపు ప్రతి బిడ్డను తమ బిడ్డగా భావించి పల్స్ పోలియో చుక్కలు వేయాలన్నారు. గ్రామాలలో, అంగన్వాడి కేంద్రాలతో పాటు, బహిరంగ ప్రదేశాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఇటుక బట్టీలు, సంచార జాతుల గుడారాలు, వలస ప్రజల నివాసాలు, మారుమూలకొండ ప్రాంతాలు అన్నిచోట్ల పిల్లలని గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేయాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని ముందస్తుగా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కే సురేష్ బాబు, డిపిఎమ్ఓ డాక్టర్ ఎం నాగేంద్ర నాయక్, డాక్టర్ సునీల్ కుమార్ తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న సహచరులు

**కదిరి, డిసెంబర్ 4:**
తమతో పాటు కలిసి చదువుకుని మృత్యుఒడి చేరిన చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి దాతృత్వం చాటుకున్నారు స్నేహ బృందం. 2000,2001 సంవత్సరంలో పదవ తరగతి వరకు చదువుకున్న వారిలో కొద్ది రోజుల క్రితం అకస్మాత్తుగా రామకృష్ణ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు చేయి చేయి కలిపి రూ 50వేలు పోగు చేశారు. ఈ మొత్తాన్ని తమ గురువు, ముదిగుబ్బ మండల విద్యాశాఖ అధికారి జి.రమణప్ప చేతులమీదుగా రామకృష్ణ కుటుంబీకులకు అందజేశారు. ఏవైనా అత్యవసరాలు ఉన్నప్పుడు తమను సంప్రదిస్తే ఎంతోకొంత సాయం అందజేస్తామని రామకృష్ణ కుటుంబీకులకు భరోసా ఇచ్చారు.



రామకృష్ణ కుటుంబీకులకు ఆర్థిక సాయం చేస్తున్న సహచరులు



రామకృష్ణ కుటుంబీకులకు ఆర్థిక సాయం చేస్తున్న సహచరులు

## శ్రీ సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**అమరాపురం, డిసెంబర్ 4:**
హేమావతిలో వెలసిన సిద్దేశ్వర స్వామి ఆలయం కార్తీక మాసం పౌర్ణమి గురువారం లక్ష దీపోత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని. శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దీపాలను వెలిగించి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి సన్మానం చేశారు., ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కరే గౌడ, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప,మాజీ సర్పంచ్ కుమారస్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, , మాజీ, ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, విరూప సముద్రం మంజునాథ్, మద్దనకుంట రఘు, ఎంపిటిసి ఓంకార స్వామి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





శ్రీ సిద్దేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల
లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి

## అంగన్వాడీ కేంద్రం- 2 ఆకస్మిక తనిఖీ

**పెద్దకడబూరు, డిసెంబర్ 4:**
పెద్దకడబూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం- 2ను గురువారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం మెనూ ప్రకారం అందజేయాలన్నారు. వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త థెరిసమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూత్ అబ్జర్వర్ మీసేవ ఆంజనేయులు

## బూత్ వ్యవస్థ బలోపేతానికి కృషి

**పెద్దకడబూరు, డిసెంబర్ 4:**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బూత్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తామని బూత్ ల అబ్జర్వర్, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు స్పష్టం చేశారు. ఆదోని పట్టణంలోని 170 బూత్ యూనిట్ ఇన్ చార్జ్ మహబూబ్ బాషాను గురువారం బూత్ ఇన్ చార్జ్ ల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. బూత్ వ్యవస్థ బలోపేతం గురించి చర్చించి, బూత్ వ్యవస్థ బలోపేతానికి మహబూబ్ బాషా పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం బూత్ అబ్జర్వర్, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు మాట్లాడుతూ బూత్ వ్యవస్థను బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సానుభూతి పరులు విజయం సాధించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్ చార్జ్ లు గోనుమాను నరసన్న, జాలవాడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**పెద్దకడబూరు, డిసెంబర్ 4:**
క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని టీడీపీ యువనేత బాపురం ఇంద్రసేనా రెడ్డి, క్రికెట్ సీనియర్ మాజీ క్రీడాకారుల సహకారంతో పెద్దకడబూరు గ్రామంలో క్రిస్టమస్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు గుమ్మల అంథోని, ఆనందరాజు గురువారం తెలిపారు. స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 13న డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన ప్రథమ జట్టుకు టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ముఖ్య అనుచరులు టీడీపీ యువ నాయకులు బాపురం ఇంద్రసేనా రెడ్డి రూ. 30,116, ద్వితీయ



జట్టుకు ఎస్సీ కాలనీలోని క్రికెట్ సీనియర్ మాజీ క్రీడాకారులు రూ. 20,116 నగదును ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రికెట్ జట్లు ఈ నెల 13 లోగా రూ. 900 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ. 1516, మ్యాన్ ఆఫ్ ది సీరీస్ రూ. 2016 అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7601044579, 9848334561 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## అరటి ఫ్రూట్ కేర్ యాక్టివిటీపై శిక్షణ

**ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి.. ఉద్యాన శాఖ ఏడి దేవానంద్..**

**బెళుగుప్ప, డిసెంబర్ 4:**
అరటి పంటను సాగు చేసిన రైతులు మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దేవానంద్ పేర్కొన్నారు. గురువారం బెళుగుప్ప మండల పరిధిలోని గంగవరం గ్రామంలో కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ ఆధ్వర్యంలో సిగటోక ఆకుమచ్చ తెగులు, అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా సమావేశంలో ఉద్యాన శాస్త్రవేత్త డా.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సిగటక ఆకుమచ్చ తెగులు పై రైతులకు వివరించి, సూచనలు,సలహాలు ఇచ్చారు. తెగులు ప్రారంభ దశలో పసుపు మచ్చలు ఏర్పడి తర్వాత బూడిద గోధుమ రంగుకు మారి ఆకులు ఎండిపోతాయని వివరించారు. ఇది సోకకుండా ఉండాలంటే తోటలో కలుపు మొక్కలను తొలగించడమే కాకుండా నీరు నిల్వ లేకుండా నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెలిపారు,అరటి మొదటి మరియు రెండవ పంట కోత జరుగుతున్న తోటలను సందర్శించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెగులు వ్యాప్తి మొదలైనప్పుడు మొదటి పిచికారి ప్రొపీక్కొనజోల్ వన్ ఎం.ఎల్ లీటర్ నీటికిమినరల్ ఆయిల్, రెండవ పిచికారి కార్బెండాజిమ్ం మ్యాంకోజబ్ 1గ్రా / లీ నీటికిమినరల్ ఆయిల్ , మూడవ పిచికారీ నాటివో 1 గ్రా/లీటర్ నీటికిమినరల్ ఆయిల్, పిచికారీ చేయవలసింది రైతులకు సూచించడం జరిగింది.ముఖ్యంగా రైతులు సిఫార్సు చేయబడిన మోతాదులోనే మందులు, ఎరువులు వేసుకొని ఖర్చు తగ్గించుకోవాలని,తక్కువ ఆదాయం తో పంట దిగుబడి తీయవచ్చునని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దేవానంద్, ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ,రైతులు, ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.





ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉద్యాన శాఖ వ్యవసాయ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన శాఖ ఏడి దేవానంద్, ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ

## భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

**పెద్దకడబూరు, డిసెంబర్ 4:**
పెద్దకడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు గురువారం మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో నేల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమన్ని ఆత్మ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు భూసార పరీక్ష కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అశోక్ వర్ధన్ రెడ్డి, ఏవోలు టి. లావణ్య , కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి భూసార పరీక్షలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. నేల



మాట్లాడుతున్న ఏవో సుచరిత



మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్‌వర్ధన్ రెడ్డి

ఆరోగ్యాంగా ఉండాలంటే రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని తగ్గించి, భూసార పరీక్షల ద్వారా భూమిలోని లోపాలను తెలుసుకొని తద్వారా భూమికి అవసరమైన పోషకాలను అందించాలని సూచించారు. తద్వారా మంచి దిగుబడులను సాధించవచ్చునన్నారు .అదే విధంగా మట్టి పరీక్షల కొరకు మట్టిని ఏ విధంగా సేకరించాలి, ఎలా ల్యాబ్ కి పంపాలి అనే విషయాల్ని విద్యార్థులతో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటియం రామాంజనేయులు, కేవికే సిబ్బంది తేజ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ ఆర్పీ రాఘవేంద్ర, ఉపాధ్యాయులు, వ్యవసాయ సిబ్బంది సోనీ ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.




మట్టి సేకరణ, భూసార పరీక్ష పంపే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తున్న దృశ్యం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులతో వ్యవసాయ శాఖ అధికారులు.



ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

## దోమల నివారణకు వార్డుల్లో ఫాగింగ్

**కోసిగి, డిసెంబర్ 4:**
కోసిగి గ్రామ ప్రజలు దోమల బెడదకు గురికాకుండా ఉండేందుకు గ్రామం లోని అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయిస్తున్నట్లు కోసిగి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమారి అయ్యమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డుల ప్రజలు దోమలు బారిన పడి మలేరియా ,డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ముందస్తుచర్యలలో భాగంగా ఫాగింగ్ చేయిస్తున్నట్లు .ఆమె తెలిపారు అలాగే .గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా చేసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ త్రాగునీటి ని కాచి, వడబోసుకొని త్రాగాలని , రాత్రి పండుకునే టప్పుడు దోమతెరలు వాడి దోమల బారిన పడకుండా జాగ్రత పడలన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్య రాజు, యువ నాయకుడు రాజేష్ పంచాయతీసిబ్బంది తదితరులు పాల్గొన్నారు



పాడి గర్భకోశ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

## పాడి గర్భకోశ వ్యాధులపై అవగాహన

**రామకుప్పం,డిసెంబర్ 4:**
మండలంలోని బందార్లపల్లి పంచాయతీ బిరు గుండ్లపల్లి గ్రామంలో పాడి రైతులకు గర్భకోశ వ్యాధులపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాడి రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బందితో ఆవుల పరిరక్షణపై ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, బుత్ ఇంచార్జ్ బాలసుబ్రమణ్యం, నేతలు రంగారెడ్డి, శివ, కిరణ్ కుమార్ ,విజయ్ కుమార్, పశు వైద్యులు సతీష్, సంధ్యారాణి, మంజునాథన్, స్వాతి రైతులు పాల్గొన్నారు.

## రమణీయం శ్రీ మార్ల బండయ్య రథోత్సవం

**కోసిగి, డిసెంబర్ 4:**
కోసిగి మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలో పచ్చని పంటపొలాల మధ్య వెలిసిన సజ్జల గుడ్డం గ్రామ ప్రజల ఆరాధ్యదైవం శ్రీ మార్ల బండయ్య ఆంజనేయ స్వామి రథోత్సవం ఆలయ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో గురువారం నాడు అశేష భక్త జనుల మధ్య రమణీయంగా జరిగింది ఈ సందర్భంగా శ్రీ మార్ల బండయ్య ఆంజనేయస్వామి ని ఉదయం నుండే వివిధ గ్రామాలకు చెందిన, ప్రజలతోపాటు, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు బారులు తీరి స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం ఆలయ ధర్మకర్తలు గౌళ్ళ విశ్వనాథ రెడ్డి, సర్కార్ మేటి వారు, గౌళ్ళ వెంకట రెడ్డి, గౌళ్ళ హనుమంతు రెడ్డి, మేటి గౌళ్ళు ఇరపన్నగారి మల్లిఖార్జున, గుక్క



స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం



రమణీయంగా సాగిన శ్రీ మార్ల బండయ్య రథోత్సవం

తిరుమల , సజ్జల గుడ్డం గ్రామ టిడిపి అధ్యక్షులు గౌళ్ళ మల్లిఖార్జున,సజ్జల గుడ్డం నుండి పూర్ణ కుంబాలు మేళతాలతో ఊరేగింపుగా కోసిగి దొరల వంశస్థులు మురళి కృష్ణంరాజు దొర శ్రీనివాసరాజ్ దోర , గ్రామ సర్పంచ్ జేకే నరసమ్మ, గ్రామ పెద్దలు,జేకే మల్లయ్యలతో కలసి వచ్చి స్వామి వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పల్లకిలో స్వామి వారి ప్రతిమను మేళతాలతో తీసుకెళ్లి ,రథం లో ఉంచి వారు పూజలు నిర్వహించారు.అనంతరం అశేషంగా తరలి వచ్చిన జనం హర్షధ్వనుల మధ్య రథోత్సవం కన్నుల పండుగగా సాగింది.ఈ సందర్భంగా రథమును స్వామి వారి సన్నిధి వరకు లాగి యాదస్తానంలో ఉంచారు మార్ల బండయ్య ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా టీడీపీ నాయకులు, వైసీపీ నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు.వారికి ఆలయ కమిటీ పెద్దలు స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు రథోత్సవం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరుగకుండా ఎస్సై రమేష్ రెడ్డి ఆధ్వర్యంలోగట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



ఈసైకిల్‌లపై అవగాహన కల్పిస్తున్న నేతలు

## ఈ సైకిల్‌పై అవగాహన సదస్సు

**రామకుప్పం, డిసెంబర్ 4:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సైకిల్ కొనుగోలుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం మండల కార్యాలయం, సచివాలయం వద్ద ఈ సైకిల్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు, పురుషులకు, చిన్న పిల్లలకు 24 వేల విలువచేసే ఈ సైకిళ్లను 5 వేలు రూపాయలు డిపాజిట్ చేసి నెలసరి వాయిదాల పద్ధతిలో బ్యాంకు ఖాతాలకు జమ జమ చేయవచ్చు అన్నారు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ మురళీధర్ రెడ్డి, కడ సభ్యుడు రఘు, బూత్ ఇన్చార్జ్ మంజునాథ్ , మురుగేష్ బాబు,మురళి, బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోసిగి 3 వార్డులో మెడికల్ క్యాంపు

**కోసిగి, డిసెంబర్ 4:**
కోసిగి 3 వారు వాల్మీకి నగర్ కాలనీలో గురువారం నాడు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా దాదాపు 30 మందికి వైద్య పరీక్షలు చేసి ,మందులు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే పంచాయతీ సిబ్బంది కూడా కాలువలను శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లించడం జరిగిందనితెలిపారు దోమల కు ట్టకుండా వాల్మీకి నగర కాలనీలో దోమల ఫాగింగ్ చేయడం జరిగిందని తెలిపారు ఈ వైద్య శిబిరం లో వైద్యులు ఇబ్రహీం , రాజకిరిటీ ,ఆదోని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సత్య వ తి



ఇంటింటికి తిరిగి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మూడవ వార్డులో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

,డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామి , సామాజిక ఆరోగ్య అధికారిని ఈశ్వరమ్మ గ, ఆరోగ్య విస్తరణాధికారులు ఎల్లప్ప ,శ్రీనివాసులు ,ఆరోగ్య పర్యవేక్షకుడు రాముడు, ఏఎన్ఎం సుజాత ,ఎంఎల్ హెచ్పి ఉదయ్ స్వామి ,మగ ఆరోగ్య కార్యకర్త మల్లికార్జున, ఆశాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినదన్నారు. కాలనీవాసులకు వైద్య పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వడం జరిగినదని ఈ వైద్య శిబిరము వారం రోజులు జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతలకాల సేకరణ

### వైసిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు ..

**బెళుగుప్ప, డిసెంబర్ 4 :**
వైసిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు, నాయకుల ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బెళుగుప్పలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు కరుణాకర్, బాబురెడ్డి, పాతన్న, వెంకటేశులు, పురుషోత్తమరాజు, పూల ప్రసాద్ ఇతర నాయకులు మారెమ్మ గుడి సర్కిల్, కొత్త కాలనీ, కమ్మర వీధి, ఓసి కాలనీ కురుబ వీధి, బోయవీధి, ఎర్రితాత కాలనీలో ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం వలన జరిగే నష్టాలు, కష్టాల గురించి ప్రజలకు వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో 17 నూతన మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే తమ పిల్లల భవిష్యత్తు వైద్య విద్య అంధకారంగా మారుతుందని ప్రజలకు వివరించారు.దీన్ని వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాల సేకరణ చేపట్టిందని, ప్రతి ఒక్కరూ మద్దతు



ఎర్రితాత గుడి కాలనీలో కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న నాయకులు వెంకటేశులు, పాతన్న, పురుషోత్తమరాజు,పూల ప్రసాద్,



కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు

తెలపాలంటూ ప్రజలను కోరుతూ సంతకాలు చేయించారు. అనంతరం వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలకు సంబంధించిన కరపత్రాలను పంచారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు,నాయకులు కరుణాకర్, బాబురెడ్డి, పాతన్న, వెంకటేశులు,పురుషోత్తమరాజు, పూల ప్రసాద్,భీమన్న, గురుమూర్తి,పాతన్న, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# సొంత ఇంటికి దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

*డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..*



**బద్వేల్, డిసెంబర్ 4:** ఇళ్లు లేని పేదలకు సొంతిల్లు నిర్మాణానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2.0 క్రింద గ్రామీణ పేదలకు గృహ వసతి కల్పించేందుకు దరఖాస్తుల స్వీకరణ గడువును కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 14 వరకు పొడిగించిందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గురువారం చరవాణిలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అర్హులైన వారు తమ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా గృహనిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లబ్దిదారుల అర్హత నిర్ధారణకు అవసరమైన పత్రాలైన లబ్ధిదారునికి పక్కా ఇల్లు ఉండరాదు, పూర్వం గృహనిర్మాణ పథకాలలో లబ్ధి పొందరాదు, నివాస స్థల ధ్రువపత్రం, బిలో బిపిఎల్ రేషన్ కార్డు ప్రతులు, భార్య, భర్త ఇద్దరి ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, భార్య, భర్త ఇరువురి ఎన్ పి సి ఐ లింక్ బ్యాంక్ ఖాతా జిరాక్స్ పత్రాలు, ఉపాధి హామీ జాబ్ కార్డు ప్రతులు, వార్షిక ఆదాయ ధ్రువపత్రం, మొబైల్ నెంబర్ వివరాలు తప్పనిసరిగా అందచేయాలని అర్హులైన వారు తమ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా గృహనిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న కూటమి నేతలు

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**రామకుప్పం, డిసెంబర్ 4:** సీఎం సహా నిధికి వివిధ ఆరోగ్య సమస్యలపై పేద ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. గురువారం టిడిపి పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. 11 మంది దరఖాస్తు చేసుకోగా 8 లక్ష లో 16 వేల రూపాయలు అందజేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు చంద్రబాబుతో చంద్రబాబు చొరవతో సహకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, కార్యదర్శి రామరాజు నాయక్, నేతలు సీతాపతి, రామ్మూర్తి, రామకృష్ణప్ప, రవి రెడ్డి, జ్ఞాన శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మునీంద్ర నాయక్, వెంకటేష్ ,ఆదిల్, లోకేష్, మురళీమోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను శుభ్రం చేయిస్తున్న నేతలు

# కూటమి నేతల చొరవతో ముళ్ల పొదలు తొలగింపు

**రామకుప్పం, డిసెంబర్ 4:** మండలంలోని రామాపురం తండా, 89 పెద్దూరు ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో జెసిబి ద్వారా శుభ్రం చేశారు. రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనం, మినీ టెంపో ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. మండలాధ్యక్షుడు వెంకటరమణ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ముళ్ళ పొదలను శుభ్రం చేయాలని ఆదేశించారు. దీంతో గ్రామస్తులు కూటమి నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కామరాజు నాయక్, సింగల్ వండవ చైర్మన్ మహమ్మద్ రఫీ, కడ సభ్యుడు రఘు, మురళి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**రామకుప్పం, డిసెంబర్ 4:** మండలంలో విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డిస్కో డైరెక్టర్ పేర్కొన్నారు. గురువారం రెస్కో కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడారు. పెద్ద ప్రజలు ఇబ్బంది పడకుండా విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ కనెక్షన్ ఉన్నవారికి సెల్ ఫోన్ యాప్ ని డౌన్లోడ్ చేసి అవగాహన కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ కనెక్షన్ల కోసం ప్రజల నుంచి వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో ఏడిఈ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెస్కో డైరెక్టర్ తులసినాథ్

# ప్రధానమంత్రి ఆవాస్ యోజనపై సమీక్ష

**బద్వేల్, డిసెంబర్ 4:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, 2.0 సమీక్ష సమావేశం నిర్వహించారు. బద్వేల్ టౌన్ పరిధిలో వల్లెర వారి పల్లెలో ప్రధానమంత్రి అర్బన్ హౌసింగ్ ఇళ్లను హౌసింగ్ పీడీతో కలిసి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కే రితీష్ రెడ్డి పరిశీలించారు. వాటి పురోగతి మౌలిక సదుపాయాలపై ఆరా తీశానేజ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కింద మంజూరైన 5600 ఇళ్ల నిర్మాణ పురోగతిలో ప్రస్తుతం కొన్ని ఇళ్ల పనులు బేస్మెంట్ దశలో, మరికొన్నివి గోడల వరకు, ఇంకొన్ని స్లాబ్ వరకు పూర్తి అయినట్లు పరిశీలించాను. పేదల సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి అనే లక్ష్యంతో, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని గుర్తుచేస్తూ, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ?23 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద స్వంత భూమి కలిగిన వారికి మంజూరైన 1200 ఇళ్ల నిర్మాణం త్వరగా ప్రారంభం కావడానికి, వారికి పోజిషన్ సర్టిఫికెట్లు వెంటనే అందించాలని హౌసింగ్ పీడీకి సూచించాను. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ ఈ సమీక్షలో పాల్గొని, పేదలకు ఇచ్చే ఇళ్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనులు త్వరగా పూర్తి చేసి త్వరలోనే ఇళ్లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి రాజారాం, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి , ఎల్ఎస్‌బి డ్యాం చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్చార్జి కే రితీష్ రెడ్డి



"ఇళ్లను పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జి కే రితీష్ రెడ్డి

# వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మచ్చల అంకయ్య



**బద్వేల్, డిసెంబర్ 4:** ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నెల్లూరు జిల్లాకు చెందిన మచ్చల అంకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య ఒక ప్రకటన లో తెలిపారు. రెవిన్యూ శాఖలో పనిచేసే గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) ల సమస్యలపై అవగాహన కలిగి ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే జీ.వో.లను అవగతం చేసుకుంటూ చైతన్యంతో వీఆర్ఏ ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ అసోసియేషన్ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల వీఆర్ఏల అభివృద్ధిని. దృష్టిలో ఉంచుకుని సేవలు అందించాలని స్థానిక సమస్యలతోపాటు ఇప్పటికే ఉన్న ప్రభుత్వ జీ.వో.లు సక్రమంగా అమలు చేసేందుకు అధికారులతో కలిసి కృషి చేయాలని తెలిపారు, ప్రస్తుతం విఆర్ఎ లు ఎంతో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వీరికి అసోసియేషన్ తరఫున అండగా నిడబడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రతి సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. నిరంతరం ప్రభుత్వ ఉన్నతాధికారులు తోనూ ప్రభుత్వ ప్రజా పరిపాలకులుతొను అందుబాటులో ఉంటూ తక్షణ సహాయ చర్యలు అందించేందుకు నాయకులు సిద్ధపడాలని ఆకాంక్షించారు.

# యువతకు నిరుద్యోగ భృతి ఎప్పుడు

## హామీలు అమలుచేయకపోతే ఉద్యమిస్తాం.. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..

**బద్వేల్, డిసెంబర్ 4:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోతే డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం పోరుమామిళ్ల మండల డివైఎఫ్ఐ కన్వినింగ్ కమిటీ ఎన్నిక చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒకటిన్నర సంవత్సరం పైబడి అవుతున్న ఇంతవరకు అము లు కాలేదన్నారు అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఒకటి అన్నారు చదువుకున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేలకు వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలావరకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెప్తున్నారు అని నిరుద్యోగ భృతి సంగతి ఏమిటని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే ఆదిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డివైఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కమిటీ ఎన్నిక జరిగింది. డివైఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కన్వీనర్‌గా ఎం. సుందరయ్య, మరో పది మందిని కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది.



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## సీఐ దస్తగిరి.. ఎస్సై మొయిద్దీన్..

**ముద్దనూరు, డిసెంబర్ 4 :** మహిళలు కుటుంబ విలువలను కాపాడడమే కాకుండా వారికి వర్తించే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సిఐ దస్తగిరి, ఎస్సై మొయిద్దీన్ అన్నారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం పాఠశాలలో సీఐ దస్తగిరి, ఎస్ వి గిరి కాలనీలో ఎస్సై మొయిద్దీన్, మహిళలకు, విద్యార్థిని విద్యార్థులకు, స్థానిక ప్రజలకు చట్టాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, చట్టాలలో మహిళా భద్రత పై అదనపు సెక్షన్లు పొందుపరచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ కొత్తవారు వీధుల్లో సంచరిస్తు, అనుమానాస్పదంగా కనపడిన, అలాగే కొత్తగా ఇల్లు బాడుగకు తీసుకొని, ఉన్న వారి కదలికలను, గమనిస్తూ ఉండాలన్నారు. అలాగే ముఖ్యంగా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠశాల నుండి,మరే ప్రాంతం నుండి వచ్చిన వారి ప్రవర్తన తీరును, గమనిస్తూ వారు స్వేచ్ఛగా వారి సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులకు, చెప్పుకునేందుకు, అవకాశం కల్పిస్తూ ఇంట్లో స్వేచ్ఛగా ఉండేటట్లు ప్రేమగా, వ్యవహరించాలని అన్నారు. అలాగే మహిళల తమ భద్రత కోసం ప్రభుత్వం కొన్ని టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసిందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన, గంజాయి తదితర చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలకు అలవాటు పడిన చుట్టుపక్కల న్యూసెన్స్ చేస్తూ, ఉన్న, స్థానిక పోలీసులకు స్టేషనులకు తెలియపరచాలని అన్నారు. అలాంటి వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే మీరు ఇంటిని వదిలి వేరే ఊర్లకు వెళ్లేటప్పుడు ఇంటికి వేసిన తాలాల బీగాలు ఎవరికి ఇవ్వకుండా, సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్,సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



పాఠశాలలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ దస్తగిరి



ఎస్‌విగిరి కాలనీలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై మొయిద్దీన్



వైసిపి గ్రామ కమిటీల కోసం సమావేశం నిర్వహిస్తున్న నేతలు

# వైసీపీ గ్రామ కమిటీల నియామకం

*మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి..*

**దువ్వూరు, నవంబర్ 4:** మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు దువ్వూరు మండలంలో వైసీపీ గ్రామ పంచాయతీ కమిటీల నియామక కార్యక్రమం ప్రారంభించినట్లు దువ్వూరు మండల వైసిపి కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో గ్రామ కమిటీల పై వైసిపి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో కమిటీల నియామకం కీలకమని,పార్టీ శక్తిని గ్రామ పంచాయతీల దాకా విస్తరించేందుకు ఈ కార్యక్రమం మరింత దోహదపడుతుందని తెలిపారు. ఈనెల 18వ తేదీ లోపల మండలంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, నారుపల్లె విజయభాస్కర్ రెడ్డి, బొమ్ము ఓబులరెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి , ఇరగరెడ్డి రమణారెడ్డి, వెంకటాపురం హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.



చౌక దుకాణాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ సంజీవరెడ్డి

తెలుగోడు వార్తకు స్పందన..

# రేషన్ దుకాణాల తనిఖీ

*తహసీల్దార్ సంజీవరెడ్డి..*

**దువ్వూరు, నవంబర్ 4 :** దువ్వూరులో రెండు రేషన్ షాపులను తహసిల్దార్ సంజీవరెడ్డి తనిఖీ చేశారు. రేషన్ దుకాణాలపై కొరవడిన పర్యవేక్షణ అనే శీర్షికన ఈనాటి తెలుగోడు దినపత్రికలో ప్రచురిత మైన వార్తకు స్పందించిన రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం దువ్వూరులోని రెండు చౌక దుకాణాలను తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన లబ్ధిదారులతో రేషన్ సక్రమంగా అందుతున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుదారులకు అందచేసే నిత్యవసర వస్తువులు సక్రమంగా అందజేయాలని, తూకలలో తేడా ఉండకూడదని, డీలర్లకు తాహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జాన్సన్, విఆర్ఓ జహీరుద్దీన్ పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం అనాథాశ్రమంలో అన్నదానం

**అట్లూరు, డిసెంబర్ 4:** మండలంలోని అట్లూరు గ్రామానికి చెందిన బోవిల్ల పార్వతమ్మ 9 వ వర్ధంతి సందర్భంగా గురువారం బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల అనాధ ఆశ్రమంలో వృద్దులకు ఆమె కుటుంబ సభ్యులైన పెద్ద కుమారుడు రిటైర్డ్ విఆర్ఓ బో విళ్ళ మధుసూదన్ రెడ్డి , రాధదేవి కుమారుడు కుమార్తె అన్నదానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థంప్రతి సంవత్సరం ఆమె వర్ధంతి రోజున ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తాం అన్నారు. ఈ సంవత్సరం అనాధాశ్రమంలో అన్నదానం చేస్తున్నామన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న కుటుంబ సభ్యులను అభినందనలు తెలియజేసారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం



అన్నదానం చేస్తున్న దృశ్యం

# బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

## కేంద్ర రైల్వేమంత్రికి తిరుపతి డివిజన్ సాధన సమితి విజ్ఞప్తి.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. ఎంపీ కృష్ణదేవరాయులు ప్రత్యేక చొరవ..

**న్యూఢిల్లీ, తిరుపతి, డిసెంబర్ 4:** తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక పరంగా మమ్మల్ని ఆదుకోండి అంటూ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు విన్నవించారు. ఈమేరకు "డివిజన్ సాధన సమితి" కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ నేతృత్వంలో సభ్యులు గురువారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సమయంలో కేంద్ర పౌర, విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణదేవ రాయలు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావులు ప్రత్యేక శ్రద్ధ, చొరవ తీసుకుని బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులకు అండగా నిలిచారు. పార్లమెంట్‌లోని కేంద్ర రైల్వే మంత్రి ఛాంబర్ లో కలిసిన అనంతరం కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ లావు కృష్ణదేవరాయులు బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను రైల్వే మంత్రికి వివరించారని తెలిపారు. 30 ఏళ్లుగా నెలకొన్న డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి న్యాయ సముచితంగా అదనపు రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకం అని కృష్ణదేవరాయలు వివరించారు. ఆర్థిక పురోగతితో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి దక్షిణ ఆంధ్ర ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతే కాకుండా యాత్రికుల తాకిడి పెరిగిన దృష్ట్యా తిరుచానూరు, రేణిగుంట, చంద్రగిరి రైల్వే స్టేషన్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. శ్రీసిటీ పారిశ్రామిక అభివృద్ధి రీత్యా అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. కడప- బెంగుళూరు రైల్వేలైన్ సర్వే పూర్తికాగా, పనులు వేగవంతం చేయాలన్నారు. నడికుడి- శ్రీకాళహస్తి పనుల్లో వేగం పెంచాలని కోరారు. నాయుడుపేట, గూడూరు, తడ, పుత్తూరు, నగరి, సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్లను కూడా తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. రద్దీ దృష్ట్యా తిరుపతి- గూడూరు మధ్య మూడవ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. రేణిగుంట సీఆర్ఎస్ సామర్థ్యాన్ని పెంచి నిధులు మంజూరు చేయాలన్నారు. చిత్తూరులో గూడ్స్ షెడ్ సామర్థ్యం పెంపు, పాకాల రైల్వే స్థలం వినియోగంలోకి తెస్తూ, రైల్వే మెయింటెనెన్స్ వర్క్‌షాప్ ఏర్పాటు చేయాలని, తిరుపతి- కాట్పాడి డబ్లింగ్ పనులు వేగవంతం చేయాలని, హైదరాబాద్ నుంచి గూడూరు వరకు వచ్చే సింహపురి ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట వరకు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు ఫిల్మ్ సొసైటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కస్తూరిబాయ్ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పిపి రాయల్, ఛాంబర్ అఫ్ కామర్స్ రాష్ట్ర చైర్మన్ కెవి.చౌదరి, సూరినేని బుజ్జి బాబు నాయుడు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



రైల్వేశాఖమంత్రికి విజ్ఞప్తి చేస్తున్న తిరుపతి డివిజన్ సాధన సమితి సభ్యులు

# ఈక్రాప్ ఆధారంగా పత్తి కొనుగోలు చేయాలి

**మార్కెట్ యార్డ్ ఎదురుగా సిపిఎం రాస్తారోకో ..**

**గుత్తి, డిసెంబర్ 4:**
పత్తి రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డు ముందు గురువారం సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ జిల్లాలో 72వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు .ఎకరాకు 50 వేల రూపాయలు పైగా అప్పులు చేసి పెట్టుబడి పెడితే అకాల వర్షాల కారణంగా ఎకరాకు పది నుంచి 14 క్వింటాల్ రావలసిన దిగుబడి నాలుగు క్వింటాలుకు మించి దిగుబడి రాలేదు. రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించి జిల్లాలో రెండు కేంద్రాలు గుత్తి, తాడిపత్రి ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి గుత్తిలో ఒకరోజు కొనుగోలు చేసి కేంద్రం మూసివేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం కపాస్ కిసాన్ యాప్ సీఎం యాప్ లో రైతులు స్లాట్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు చెప్పడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ప్రధానంగా సర్వర్ సమస్య వల్ల ఎవరు ఈ యాప్ లో పంట నమోదు చేస్తారో తెలియక ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. నిన్న గుత్తిలో మార్కెట్ యార్డ్ నందు పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 వాహనాలలో పత్తి తీసుకొని వస్తే ఎనిమిది వాహనాల్లో ఉన్న పత్తి కొనుగోలు చేశారు. దీంతో మిగతా రైతులు వాహనాలకు బాడుగలు వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని పత్తి మార్కెట్కు తీసుకొని వస్తే నాణ్యత లేదనే కారణం మరియు కపాస్ కిసాన్ ను రద్దుచేసి రైతులను ఆదుకునేందుకు సత్వర చర్యలు చేపట్టాలని వాళ్ళ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పత్తి రైతులను ఆదుకోవాలని ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు కార్యకర్తలు



పత్తి రైతులను ఆదుకోవాలని ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు కార్యకర్తలు

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చిన్న సన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యం..**
**25 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు ప్రభుత్వం అనుమతి..**
**దళారుల చేతుల్లో మోసపోవద్దు..**
**ఎమ్మెల్యే కాలవ..**

**కనేకల్, డిసెంబర్ 4:**
రైతులు ఆరుగాలం శ్రమను పెట్టుబడిగా పెట్టి పండించిన ధాన్యాన్ని ప్రైవేటు దళారి వ్యాపారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్.ఎల్.సి ఆయకట్టుదారు రైతులకు సూచించారు. కనేకల్లులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... సాధారణంగా జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగేదన్నారు. పంట ఉత్పత్తులు చేతికి అందగానే చిన్న, సన్నకారు రైతులకు నిల్వ చేసుకోవడానికి తగిన సౌకర్యం లేకపోవడంతో పాటు ఆర్థిక సమస్యలతో తక్కువ ధరకే ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారన్నారు. కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఇదే అదునుగా భావించి రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. వైకాపా రాజకీయ ముసుగు ధరించిన మాల్యం ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి గతంలో రైతుల నుంచి పప్పుశెనగలు సేకరించి డబ్బు ఇవ్వకుండా ఎగ్గొట్టారని గుర్తు చేశారు. ఆ విధంగా రైతులు నష్టపోకూడదనీ, ఎవరి చేతుల్లో మోసపోకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. పంట చేతికి వస్తూనే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయించారన్నారు. రాయదుర్గం ప్రాంతంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో మూడు, నాలుగు కేంద్రాల ద్వారా సేకరణ చేపట్టగా... ప్రస్తుత ఖరీఫ్ లో 23 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దాంతో తమ పంట ఉత్పత్తులను వీలైనంత వరకు స్థానికంగానే అమ్ముకునే సౌలభ్యం రైతులకు లభిస్తుందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో 15వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలుకు అనుమతించగా13,912 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ప్రస్తుత ఖరీఫ్లో 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం ముందే అనుమతించిందన్నారు. అవసరమైతే ఉన్నత స్థాయిలో చర్చించి అదనపు కొనుగోళ్లకు అనుమతి తీసుకుంటామన్నారు. గత ఏడాది బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వం ధర క్వింటాలపై రూ.230 నుంచి రూ.250 వరకు అదనంగా ఉండేదన్నారు. ఎక్కువ మంది రైతులు కొనుగోలు కేంద్రాలకు అమ్ముకోవడానికి పోటీ పడటంతో కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయని తెలియజేశారు. ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ధాన్యం కొనుగోలుకు తొలి ప్రధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే ప్రభుత్వం నుండి డబ్బు అందుతుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల, దళారీలకు విక్రయించి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకునే విషయంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుంటుందన్న విషయంపై ప్రతిచోట చర్చ జరగాలన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు తమతమ ఇళ్లల్లో చర్చిస్తుంటే రైతుల కోసం మనం చేస్తున్న శ్రమ, తీసుకుంటున్న శ్రద్ధ అందరికీ అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు, మాజీ కన్వీనర్ లాలెప్ప, రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, ఎస్.కే. మల్లికార్జున, రమేష్, నరేంద్ర, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ


రాష్ట్రస్థాయి యోగా పోటీలలో సత్తాచాటన కే. కీర్తి, సి. ప్రగతిని సన్మానిస్తున్న దృశ్యం

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**అనంతపురం రూరల్, డిసెంబర్ 4:**
పేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థులకు విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ .ఎస్. నిర్మలమురళి తెలిపారు. గురువారం అనంతపురంలోని అరవింద నగర్లో ఉన్న ప్రభుత్వ బాలికల నెం -2 కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, చైర్పర్సన్ నిర్మలమురళి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని శ్రీమతి సుభాషిని పాల్గొన్నారు. వసతి గృహంలో ఉంటున్న కే. కీర్తి, సి. ప్రగతి రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొని 4వ స్థానం సాధించారు. వారు వసతి గృహ సమావేశ భవనంలో యోగాసనాలు ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి సహకారంతో, సుభాషిని మేడం చేతుల మీదగా ఒక్కొక్క విద్యారినికి వెయ్యి రూపాయలు అందించారు. వారిని సన్మానించి అభినందించారు. అనంతరం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిణి సుభాషిని, నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ నిర్మలమురళిని సన్మానించారు. నిర్మలమురళి చేస్తున్న సేవలను, విద్యార్థులకు చెప్పిన మంచి విషయాలను అభినందించారు. హీరోయిన్ అంటే సినిమాలలో కనిపించే వారు కాదని, నిర్మలమురళి లాగా ఎదుటి వారికి సహాయం చేసే గుణం, మంచి విషయాలు చెప్పే మనసున్న వారే హీరోయిన్లు అనిపించుకుంటారని సుభాషిని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఒక చదువు అనే దీక్షను చేపట్టి, ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. తమ లక్ష్యాలను చేరుకునే వరకు ఎక్కడ ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటన్నిటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఇవాళ పేద కుటుంబంలో పుట్టిన మనం ఉన్నత స్థాయికి చేరుకొని మనలాంటి పేదవారికి సహాయం చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ముఖ్యంగా తమ తల్లిదండ్రులు కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తమ నడవడికను సాగిస్తూ.. చదువులో రాణించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం అధికారులు టీ. ఆదిలక్ష్మి, కే.సుజాత, కే.షాహిన్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ప్రారంభం

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ..**

**కనేకల్, డిసెంబర్ 4 :**
కనేకల్లు మండలం పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామం ప్రాంతంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.41.60 లక్షల వ్యయంతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్ మరియు లైబ్రరీ రూమ్ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించాను. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల భవిష్యత్తు బలోపేతం కావడానికి, డిజిటల్ లెర్నింగ్ మరియు పుస్తకాల ప్రపంచం మరింత చేరువ కావడానికి ఈ సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. కాబట్టి విద్యార్థినిలు కష్టపడి చదువుకొని భవితరాల్లో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులు ఉద్దేశించి అన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినా మన ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు గారు విద్యార్థులకు ఎంతైనా ఖర్చు పెట్టడానికి వెనకాడడం లేదన్నారు. ఈ విషయాన్ని విద్యార్థినిలు సైతం అవగాహన చేసుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు జన్మభూమికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పాఠశాల యాజమాన్యం విద్యార్థినిలు పూలమాల, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, ఉప్పర సంఘం చైర్మన్ ఆనంద్ రాజ్ మాజీ కన్వీనర్ లాలెప్ప మార్కెట్ యార్డ్ చైర్మన్ చాంద్ నీటి సంఘం అధ్యక్షుడు బిటి రమేష్ ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా మాజీ సర్పంచ్ గోపాలపురం బసవరాజు సుదర్శన్ ఎస్.కె మల్లికార్జున ఆది తదితరులు పాల్గొన్నారు.


కస్తూరిబా పాఠశాలలో నూతన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు


ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలుకుతున్న కస్తూరిబా విద్యార్థినులు

# పిటిఎంలను రాజకీయ ప్రచార వేదికలుగా మార్చొద్దు

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ..**

**కనేకల్, డిసెంబర్ 4 :**



పిటిఎం సమావేశాలను రాజకీయ వేదికలుగా మార్చద్దని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో జరుగునున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలలో పాల్గొనమని తెలుగుదేశం కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపునివ్వడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు అధికారిక కార్యక్రమాలలో తమ పార్టీ కార్యకర్తలను పాల్గొనమని చెప్పడం పార్టీ ప్రభుత్వ కార్యకలాపాలకు తేడా లేకుండా చేయడమే ఎందుకు నిదర్శనం అన్నారు పాఠశాల అకాడమిక్ కార్యకలాపాలను అధికార పార్టీ రాజకీయ ప్రచారానికి వినియోగించుకోవడం సరైనది కాదని మండిపడ్డారు. విద్యా కమిటీలు తల్లితండ్రులు విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే వీటికి అనుమతించాలన్నారు .


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు

# ఆయకట్టు రైతులకు అదనంగా ఒక టీఎంసీ నీరు

**రైతులు పట్ల సీఎం చంద్రబాబు చూపిస్తున్న వ్యక్తిగత అభిమానం..**
**ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ..**

**కనేకల్, డిసెంబర్ 4 :**
జిల్లాకు జీవనాధారమైన తుంగభద్ర ఎకో కాలువ రైతులకు మరో గొప్ప అవకాశం లభించింది ఒక టీఎంసీ నీటిని అదనంగా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ గురువారం వచ్చిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతుల పట్ల అన్ని వేళల్లో రైతులకు న్యాయం చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రతిక్షణం ఆలోచిస్తూ ఉంటారని అందులో భాగంగానే హెచ్.ఎల్.సి ఎగువ కాలువ రైతులకు మరో అవకాశంగా అదనంగా ఒక టీఎంసీ నీటిని మంజూరు చేస్తున్నట్లు బుధవారం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వాస్తవానికి మన వాటా కింద 32.5 టిఎంసిలు కాగా ప్రో రేట్ ప్రకారం 25.75 టీఎంసీల నీటిని ఈ సంవత్సరం ఇరిగేషన్ శాఖ కేటాయించింది. ఇప్పటికీ ఈ సంవత్సరం కేటాయించిన కేసీ కెనాల్ కేటాయింపులు రెండు టీఎంసీలు వినియోగించుకున్నాం. దీనివల్ల మన వాటా కింద 27.75 టీఎంసీలు లభించాయి తాజాగా బుధవారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒక టీఎంసీ నీటిని రైతులకు అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ లెక్క ప్రకారం 28.75 టీఎంసీలు మన వాటా కింద పెరుగుతుంది. మామూలుగా అయితే జనవరి 5వ తేదీకి హెచ్.ఎల్.సి ప్రధాన కాలువ నీటిని నిలుపుదల అవుతుందని అధికారులు అంచనా వేశారు. అయితే తుంగభద్ర బోర్డు అధికారులతో స్వయంగా నేను మాట్లాడానని కనీసం జనవరి 15 వరకు తుంగభద్ర ఎగువ కాలువలో నీటి నిలువ ఉండేలా చూడాలని కోరామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఒక టీఎంసీ అదనంగా నీటితో ఇది సాధ్యమవుతుందన్నారు అవసరమైతే 4,5 రోజులకు పొడిగించుతామన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ పట్ల చంద్రబాబు చూపిస్తున్న ప్రేమ శ్రద్ధ రైతుల కోసమే అన్నారు. నాతోపాటు రాష్ట్ర ఆర్థిక మంత్రిపై శివ ఇరిగేషన్ అధికారులు ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుకు పదేపదే ఇక్కడి పరిస్థితులు వివరించి విజ్ఞప్తి చేశామన్నారు. రైతుల కోసం ఒక టీఎంసీ అదనంగా ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతగా ఉండి రైతులు నీటిని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. తాను నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుండి రైతులకు కనేకల్ రైతులకు ఎప్పుడు నీటి కొరత లేదని తుంగభద్ర ఎగువ కాలువలో నీటి శాతం తక్కువగా ఉన్నప్పటికీ రైతుల కోసం నీటిని అందించి మంచి దిగుబడి పంటలు రైతులు పండించే విధంగా చూశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, మాజీ కన్వీనర్ లాలెప్ప, ఉప్పర సంఘం చైర్మన్ క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజ్, సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాంద్ బాషా, నీటి సంఘం అధ్యక్షుడు బిటి రమేష్,మల్లికార్జున ఎస్.కె, బసవరాజు, సుదర్శన్,ఆది, శరభన్న గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


హెచ్ఎల్సి కాలనీలోని కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం. ఉమానగర్లోని శృంగేరి శంకరమఠం దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

# ఘనంగా దత్తాత్రేయ జయంతి

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 4:**
అనంతపురం నగరంలోని పలు మందిరాలు దేవాలయాలలో శ్రీ దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెండవ రోడ్డు చివరి గల శ్రీ కొలహపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయములో ఉదయం మహాగణపతి దత్తాత్రేయుడు కొలహపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆంజనేయ స్వామి తదితర దేవత మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు తరువాత ఆలయ ప్రధాన అర్చకులు విజయకుమార్ మహాగణపతి పూజ దత్త వ్రతము నిర్వహించారు ప్రముఖ ఆధ్యాత్మిక గ్రంథము నవనాధుల చరిత్రను పఠనం చేసి అందులోని విశేషాలను భక్తులకు తెలియజేశారు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ్ కుమార్ చంద్రశేఖర్ బాబు, నాగప్రసాద్, రామకృష్ణ ఆనంద్, అనిత సువర్ణ రమాదేవి శివమ్మ నాగరత్నమ్మ జయలక్ష్మి కెవిఎస్ ఎరపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఉమానగర్ శ్రీ శృంగేరి శంకర మఠం దత్తాత్రేయ మందిరంలో దత్త జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో భక్తులు ఆచరించారు. మూడవ రోడ్డు లోని బాబా మందిరము, ఆదిమూర్తి లోని శిరిడి సాయి మందిరాలలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


మూడవ రోడ్డులోని బాబా మందిరం, ఆదిమూర్తి నగర్ బాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం



ప్రత్యేక అలంకరణలో షిరిడీ సాయిబాబా. సాయిబాబా ఆలయ వద్ద భక్తుల సందడి

# సాయిబాబా గుడిలో ఘనంగా దత్తాత్రేయ జయంతి

**యాడికి, డిసెంబర్ 4 :**
యాడికి బుగ్గరోడ్డులో ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం దత్త జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం దత్తాత్రేయ స్వామి చిత్రపటానికి ప్రత్యేకంగా అలంకరించిన వాహనం శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర సాయిబాబా ఆలయ వద్ద నుండి బుగ్గ రోడ్ పాత పోలీస్ స్టేషన్ సర్కిల్ వైశ్య వీధి.మైన్ బజార్ మీదుగా సాయిబాబా ఆలయం వరకు చేరినది అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలో దాదాపుగా 1000 మందికి పైగా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రముఖ నిర్మాత ఏవీఎం శరవణన్ మృతి



ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ నటుడు సూర్య భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, సూర్య తండ్రి శివకుమార్ తదితరులు నిర్మాత భౌతిక కాయానికి నివాళులర్పించారు. సూర్య నటించిన 'పెరళగన్' (సుందరాంగుడు), 'వీడొక్కడే' తదితర చిత్రాలు ఏవీఎం ప్రొడక్షన్స్‌లోనే తెరకెక్కాయి. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. శరవణన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను చిన్న వయసులో.. శరవణన్‌ను కలిశానని, ఏవీఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని విశాల్ గుర్తుచేసుకున్నారు.

## మన శంకర వరప్రసాద్ నుంచి మరో పాట




**8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు**

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## ఉదయ్‌పూర్‌లో విజయ్ రష్మికల డెస్టినేషన్ వెడ్డింగ్



టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్-రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

## పరిశ్రమలో ఒడిదుడుకులు సహజమే



నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి........................................

........................................................

## బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్



**స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్**

గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హారర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.